**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం :

**విజయవాడ,**
**తేది : 5 జూన్, 2021.**

## పెట్రోలు, డీజిల్ ధరలు పెంపుదలను నిరసించండి.
## సిపిఐ(యం) పిలుపు

మోడీ సారధ్యంలోని కేంద్ర బిజెపి ప్రభుత్వం పెట్రోలు, డీజిల్ ధరలు విపరీతంగా పెంచడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది.

గత నెల రోజుల్లో 18 సార్లు పెట్రోలు, డీజిల్ ధరలు పెంచడం అమానుషం. ఈ పెంపుదల ఫలితంగా అన్ని నిత్యావసర సరుకుల ధరలు కూడా పెరిగి సామాన్య, మధ్యతరగతి ప్రజల జేబులకు చిల్లుపెట్టారు. గత 15 నెలలుగా కరోనా ఫలితంగా ఉపాధులు లేక కుటుంబ ఆదాయాలు కోల్పోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలపై మోడీ ప్రభుత్వం పెట్రోలు, డీజిల్ ధరలు పెంచడం గర్హనీయం. నిన్నటి పెంపుదలతో రాష్ట్రంలో లీటరు పెట్రోలు ధర రూ. 100లు దాటింది. అడ్డూ అదుపు లేకుండా పెంచుతున్న పెట్రోలు ధరలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని ప్రజలకు సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ పిలుపునిస్తున్నది.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి